లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. 1 యోహాను. 2:16

బైబిల్ ప్రకారం

# ప్రేమ పెళ్లి చేసుకోవచ్చా?

రచయిత

బ్రదర్. జి. దావీదు రాజు

1

# గడ్డిపువ్వు ప్రేమ

***సర్వ శరీరులు గడ్డియై యున్నారు. వారి అందమంతయు అడవిపువ్వువలె ఉన్నది...గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును. యెషయా. 40:6,8.***

**ఆఁ** ఏంటమ్మా, ప్రేమ పుట్టుకొస్తుందా? ఎక్కడనుండి? అబ్బాయిలో ఏ పార్టునుండి పుట్టుకొస్తుంది? అబ్బాయి ముక్కునుండా, గెడ్డంనుండా, బుగ్గలనుండా, పర్సనాలిటీనుండా, లేక ఇవ్వన్నిగాక అబ్బాయి ఎప్పుడూ జోక్స్‌వేస్తు నవ్విస్తున్నాడనా? చక్కటి నవ్వులు చిందిస్తున్నాడనా? లేక అతని ఎద్యుకేషనా? ఆస్థా? ఎక్కడ నుండి పుట్టుకొచ్చింది లవ్వు నీకు? ఒకవేళ వీటిలో నీవు ఏది చెప్పినను నీ ప్రేమ దయ్యాల ప్రేమేగాని పవిత్రమైన ప్రేమ కాదు. పరిశుద్ధుడైన ప్రభువు పైవాటిద్వారా నీలో ప్రేమను రగిలించి వివాహం చేయడు. కనుక వళ్లు దగ్గరుంచుకొని సరిగ్గా ప్రార్థన చేసుకో. పరిశుద్ధ గ్రంథంలో ప్రభువు "శరీరము కేవలము నిష్ ప్రయోజనము" అని చెప్పుచున్నారు. (యోహాను. 6:63). పరి॥పేతురు ఈ భూమిలోనివి అన్నియు కాలిపోవును అని చెప్పుచున్నాడు. (2పేతురు. 3:10). భూమిలోనున్న జ్ఞాన సంబంధమని చెప్పబడుతున్న ఏదైనను అది దయ్యాల జ్ఞానం వంటిదని, ప్రకృతి జ్ఞానమని ఆ జ్ఞానములోనే రాకెట్‌లు, విమానాలు, కంప్యూటర్‌లు నోట్ల కట్టలు తయారవుతున్నవని పరిశుద్ధ జ్ఞానము చెప్పుచున్నది. అవ్వన్నియు

తాత్కాలికమైనవి. అవన్ని అగ్నికి ఆహుతి అయిపోతాయి. జలప్రళయాలకు, భూకంపాలకు అడ్రస్ లేకుండా పోతాయి. కనుక పెద్ద చదువు చదివాడని, ఫారిన్‌లోవుండి నెలకు 2లక్షలు సంపాదిస్తున్నాడని ప్రేమ పెంచుకోకు. "లేదండీ, నేను ప్రభువులో మంచి భక్తురాలను, నా పెళ్లి విషయంలో ప్రభువు నాకు ఆ అబ్బాయినే కలలో చూపిస్తున్నాడని చెప్పకు. అతడు కనబడక ఇంకెవరు కనబడతారు? నీవు ప్రభువును ప్రేమిస్తే ప్రభువు కనబడతాడు. పరలోకం కనబడుతుంది. నీవేమో రేయంబవళ్లు ఆ అబ్బాయినే ఊహించుకుంటున్నావు." నా కలల రారాజు ఆయనేనని ఊహా లోకాలలో తేలిపోతూ ఆయనతో పెళ్లైపోయినట్లు ఊహించుకొనుచు ఆయనతో మోటర్‌బైక్ మీదనో, కారులోనో తిరిగినట్లు కలలొస్తున్నాయి. అవును మరి, అమ్మాయి ప్రేమ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్. యాక్సిడెంట్ తరువాతగాని కుదరదు అమ్మాయి రోగం. (పెళ్లైన తరువాత) క్రమ క్రమంగా బయట పడతాయి. అతగాడి మాయరోగాలు. అప్పుడేమో చిరునవ్వు. ఇప్పుడేమో చీరేసేనవ్వు, బేతాళనవ్వు. అప్పుడేమో తనను మాత్రమే ప్రేమిస్తున్నానని చుట్టూరా తిరిగాడు. నేను వీర ప్రేమికుడనని అన్నాడు. ఇప్పుడేమో "నేను వీరుణ్ణిగదా వీరుణ్ణి చాలామంది ప్రేమిస్తారు. డోంట్‌వర్రీ ఎస్తేరు" అంటాడు. తమిళనాడులో ఒక వీర ప్రేమికుడు ఒకరికి తెలియకుండా ఒకరిని 12మందిని చేసుకున్నాడు. ఎవరో ఒకామె తెగించి పోలీసు కంప్లయింట్ ఇచ్చింది. పోలీసులు ఆ వీర ప్రేమికునికి లాఠీ సత్కార్యాలు చేసి జైల్లో పెట్టారు. ఇలాంటి మోసగాళ్ల గురించి ప్రతిదినం పేపర్లలో ఎన్ని వార్తలొచ్చినను, టి.విల్లో వాళ్లను చూపించినను ఈ ప్రేమ శిఖామణుల ప్రేమరోగాలు మాత్రం పోవటంలా. అవును మరి,

ఈమెగారి పేరుకూడా పేపరు కెక్కాలిగదా? చర్చికెళ్లుతూ ప్రభువు నామమును అలా పరిశుద్ధ పరచొద్దూ!? తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక''! అమ్మా! ఇలాంటి బట్టి పట్టిన ప్రార్ధనలు మానుకోమ్మా. ఇలాంటి ప్రార్ధనల వలననే క్రైస్తవులలో కూడా ప్రేమ పెళ్లిళ్లు జరిగిపోతున్నాయి. నాలుగు తిట్టినా ఉన్నది ఉన్నట్లు బోధించే నిజమైన బోధకుల వాక్యాన్ని విను. నీ భవిష్యత్తు బాగుంటుంది. నీ వివాహం ప్రభువు జతపరిచేదిగా ఉంటుంది. ఇద్దరూ శాంతి సమాధానములతోను, దీర్ఘాయుష్షుతోను జీవించుచూ ప్రభువు రాకడకు సిద్ధపడగలరు. ఆమెన్.

# చివరిమాట

*యేసు - అనుగ్రహము నొందినవారు తప్ప మరి ఎవరును ఈ మాటను అంగీకరింపనేరరు. మత్తయి. 19:11.*

పరిశుద్ధత, అపరిశుద్ధత, ఈ రెండు ఈ భూమి మీద నున్నాయి. పరిశుద్ధమైన ప్రేమ ఉన్నది, అపరిశుద్ధమైన ప్రేమ ఉన్నది. క్రమమైన ప్రేమ ఉన్నది, అక్రమమైన ప్రేమ ఉన్నది. సత్య దేవుడున్నాడు, అసత్య దేవుళ్ళున్నారు. అలాగే సత్యవంతులు ప్రేమించే ప్రేమ యున్నది. అసత్యవంతులు ప్రేమించే అసత్య ప్రేమ యున్నది. అయితే ఈ భేదములను నిశితంగా పరిశీలించి క్రమబద్ధమైన "ప్రేమ" కనుగొనువారు కొందరే. వారు అత్యంత విలువైన ముత్యాలు, రత్నాలకంటే విలువైనవారుగా ఉంటారు. వారు అక్కడక్కడ విసిరేసినట్లుగా ఉంటారు. ప్రస్తుతం ప్రపంచం, క్రైస్తవులలో అత్యధికులు' అపవిత్ర ప్రేమలకు, అక్రమ ప్రేమలకు ప్రాధాన్యత నిస్తున్నారు. కొందరు క్రమబద్ధమైన ప్రేమను గూర్చి బోధించి, వాదించి, చతికిలబడి, పల్టీలు కొట్టి, ఆ పల్టీల వలన పడిన చొట్టలు, వంకరలు సరిచేసుకొన వీలుపడక, దానిలోనే కొనసాగుతూ దానినే సమర్ధించుకుంటున్నారు. అయితే సత్యం సమర్ధించదు. సత్యం సత్యంగానే ఉంటుంది. సత్యానికి సంబంధించినవాడు పొరపాటున బురదలోపడినను, నేను పొరపాటున బురదలో పడ్డాను గనుక మీరైనా జాగ్రత్తగా నడవండి' అంటాడు. అతడు సత్య ప్రేమను గూర్చి సాక్ష్యం చెప్తూనే ఉంటాడు. అవును, కోట్లాది రూపాయలు విలువజేసే రత్నములను కొనలేనివాడు తన వద్ద అంత ధనములేదని ఒప్పుకుంటాడు. గాని... రత్నములే లేవని చెప్పడు. రత్నములు కూడా తన వద్దనున్న చెత్తలాంటివేనని అనడు. అలాగే పవిత్రమైన ప్రేమ, నీతి, యధార్థత, అత్యంత విలువైనవి. రచయిత బ్రదర్. *దావీదురాజుగారు* పరిశుద్ధమైన సువార్తను ప్రకటించుటకు ప్రభువు వలన పిలువబడి, ఆ విలువైన ప్రేమను గూర్చి, ప్రభువు కోరే పరిశుద్ధమైన ప్రేమను గూర్చి, ఆ "ప్రేమ"కు విరోధంగా లేచే శక్తులను గూర్చి పలుకోణములలో' పరిశుద్ధాత్మ జ్ఞానంతో విశదీకరించారు. ప్రస్తుతం ఈ చిన్న పుస్తకం వంకర త్రోవలో (ప్రేమలో) పోవువారికి విషపు గుళికగానే ఉంటుందని చెప్పక తప్పదు. బహు కొద్దిమందికి మాత్రం, చాలా చాలా తక్కువ మందికి మాత్రమే ఈ పుస్తకం తేనేవలె మధురంగా ఉంటుంది. అవును, నిజం నిప్పు లాంటిది. అది చెత్తగా నున్న వారిని సర్..ర్...ర్..న కాలుస్తుంది. అయితే బంగారంగా ఉన్నవారు మరికాస్త మెరుగుపెట్టబడతారు. మరి...మీరు...? ఆమెన్.

సహోదరుడు,

**బ్రదర్. కె. జాన్‌పాల్.**

సెల్:. 9949775895.